తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
26 సెప్టెంబర్ 2026
పేజీలు : 8




## ప్రమాదాలకు నిలయంగా 'ఎదులాపురం' జంక్షన్!

**ప్రాణాలు పోతున్నా జంక్షన్ పై నిర్లక్ష్యమేనా!**

- నిత్యం రోడ్డు ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు..
- అదుపు తప్పుతున్న వాహనాలు.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు..
- భద్రతా చర్యలు లేక వాహనదారుల్లో ఆందోళన..



**ఖమ్మం రూరల్,సెప్టెంబర్ 25:(జనం సాక్షి )**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులా పురం జంక్షన్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది.నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్న ఈ కీలక కూడలిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం లేదనే తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.వాహనాలు ఢీకొనడం, అదుపుతప్పి పడిపోవడం వంటి ఘటనలతో పలువురు గాయపడుతుండగా, ఇటీవల జరిగిన ప్రమాదాల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోయిన పరిస్థితి వుంది. ప్రమాదాలు పునరావృతమవుతున్నా ముందస్తు నివారణ చర్యలు సంబంధిత అధికారులు చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రద్దీగా మారిన ఎదులాపురం ప్రధాన కూడలి.**
ఎదులాపురం జంక్షన్ నుంచి పలు జాతీయ రహదారులు అయినా హైదరాబాద్, వరంగల్, కోదాడ,కురవి -మహబూబాబాద్, ఖమ్మం నగరంకు పరిసర ప్రాంతాలకు రాకపోకలకు కీలక ప్రాంతంగా ఈ కూడలి మారింది.ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ మరింత పెరుగుతోంది. దీంతో జంక్షన్ వద్ద వాహనాల వేగం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలు కీలకంగా మారాయి. అయితే తగిన నియంత్రణ చర్యలు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వేగమే ప్రమాదాలకు కారణమా?**
జంక్షన్ వద్దకు చేరుకునే వాహనాలు వేగాన్ని తగ్గించేలా స్పష్టమైన హెచ్చరికలు, తగిన ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు ఉండాలని స్థానికులు కోరుతున్నారు. కొందరు వాహనదారులు వేగంగా ప్రయాణించడం, ఒక్కసారిగా జంక్షన్‌లోకి ప్రవేశించడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటోందని వాహనదారులు పేర్కొంటున్నారు.

**జంక్షన్ లో భద్రతా చర్యలు ఎక్కడ?**
ప్రమాదాల నివారణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్, రిఫ్లెక్టర్లు, తగిన వీధి దీపాలు తదితర భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

వార్తా లోపలి పేజీలో

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

వార్తా లోపలి పేజీలో

పలు గణేష్ మండపాల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

## చాకలి ఐలమ్మ ఎప్పటికీ ఆదర్శమే

### మాజీ ఎంపీ నామ



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**
వీరనారి చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ఆమెకు నివాళులర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని నామ వెల్లడించారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ హక్కుల కోసం ఐలమ్మ చూపిన ధైర్యం, సంకల్పం ఎంతో గొప్పవని నామ స్పష్టం చేశారు. సామాజిక అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఆమె పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని వివరించారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని సూచించారు. న్యాయం,సమానత్వం కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మైక్రోబయాలజీలో మహిళలకు 2 ఖాళీలు




**భద్రాచలం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీజీలో కనీసం 55 శాతం మార్కులతో పాటు నెట్/సెట్/పీహెచ్‌డీలలో ఏదైనా ఒక అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో కూడిన ఖమ్మం రీజియన్‌లో మహిళలకు మైక్రోబయాలజీ విభాగంలో రెండు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు విద్యార్హతల ధ్రువపత్రాల నకళ్లను జతచేసి ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పని దినాల్లో ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం), ఐటీడీఏ, భద్రాచలంలో నేరుగా దరఖాస్తులు సమర్పించాలని ఆర్‌సీవో గురుకులం అరుణకుమారి సూచించారు. అభ్యర్థుల సాధించిన అర్హత మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖాళీల సంఖ్యను పెంచడం, తగ్గించడం లేదా నోటిఫికేషన్‌ను రద్దు చేసే అధికారం ఐటీడీఏ పీవోకు ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9949723291 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

### ఉప్పల చిలుక కేజీబీవీ పాఠశాలలో ఎం ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి ఆకస్మిక తనిఖీ..



**పెనుబల్లి సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
సత్తుపల్లి శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తో కలిసి శుక్రవారం పెనుబల్లి మండలం ఉప్పల చిలక కస్తూర్బా గాంధీ బాలికల (కేజీబీవీ ) పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాగమయి, దయానంద్ హాస్టల్ గదులు, తరగతి గదులు, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నదాలేదా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? అనే అంశాలను స్వయంగా పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థినుల మధ్య కూర్చొని కొంతసేపు పాఠాలు విన్నారు.డిజిటల్ తరగతులను విద్యార్థినులతో కలిసి పరిశీలించారు, అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారు.స్వతహాగా వైద్యురాలైన రాగమయి , విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని విద్యార్థినులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ఏ ఎన్ ఎం లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.హాస్టల్ ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా, నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఫుడ్, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థినులు బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వీరబోయిన ప్రకాష్,దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, కాంగ్రెస్ నాయకులు బొర్రా కోటేశ్వరరావు, మల్లెల రాజా, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా'ఎదులాపురం' జంక్షన్!

రద్దీ సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జంక్షన్‌లో ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి!**

జంక్షన్‌లో ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేయడం కాకుండా ముందుగానే ప్రమాదాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ఒకవైపు వాహనాల సంఖ్య పెరుగుతుండగా, మరోవైపు ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు తగిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని చెబుతున్నారు. మరిన్ని ప్రాణాలు బలికాకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

**సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలి.**

ఎదులాపురం జంక్షన్ లో సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని, వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సూచికలు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్, లైటింగ్ వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



జంక్షన్ వద్ద నిరంతర నిఘా, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎదులాపురం జంక్షన్‌కు ప్రమాదాల జంక్షన్ అనే ముద్ర తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

## 19వ వార్డులో 250 మందికి కార్డుల పంపిణీ

**కోదాడ(జనం సాక్షి):** అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. కోదాడ పట్టణంలోని 19వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కోల్లా కోటిరెడ్డి ఆధ్వర్యంలో షాప్ నంబర్ 24 వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 250 మంది లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకుల పొందేందుకు మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు కూడా కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. 19వ వార్డులో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఒకేసారి స్మార్ట్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబు, మారెల్లి వెంకటరెడ్డి, కొనకంచి నాగేశ్వరరావు, లంకెల కుటుంబరెడ్డి, పంతంగి నారాయణ, తూములూరి సీతారామరాజు, టి. నాగేశ్వరరావు, కాంపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయంలో మొక్కలు నాటిన ఐరా రియాల్టీ చైర్మన్



మేళ్లచెరువు మండలం జనం సాక్షి శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, ఐరా రియాల్టీ సంస్థ చైర్మన్ పోశం నర్సిరెడ్డి దేవాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేండ్ల శాంబిరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య, కాకునూరి భాస్కర్ రెడ్డి, ఎన్ఆర్ఐలు, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల డిజిటల్ సర్వే

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** హుజూర్ నగర్ మండలంలోని ఫణిగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల డిజిటల్ సర్వే రెండో రోజు కొనసాగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వులు మేరకు ఈ సర్వే చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయానికి సంబంధించి సర్వే జరుగుచున్న భూములను హుజూర్ నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బి. కవిత, డి ఐ వంశీ, మండల సర్వేయర్ మంజుల పాల్గొన్నారు.



# ఐక్య కూటమి గెలుపే ఆర్టీసీ కార్మికులకు భరోసా

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనం,కార్మిక సమస్యల పరిష్కారం పట్ల సమగ్రమైన అవగాహన,పోరాట పటిమ కలిగిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ మరియు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ల ఐక్య కూటమి ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో గెలవడం ద్వారా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి భరోసాను అందిస్తుందని తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ మరియు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ల రాష్ట్ర నాయకులు గడ్డం లింగమూర్తి, కేఎస్ రెడ్డిలు ప్రకటించారు. శుక్రవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో జున్ను రవి,గుండు మాధవరావు ల అధ్యక్షతన ఏర్పాటుచేసిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ మరియు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఐక్య కూటమి రీజినల్ సమావేశంలో కేఎస్ రెడ్డి,లింగమూర్తి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో టిడబ్ల్యూయు,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ల ఐక్య కూటమి గెలుపు ఖాయమైందని అయితే ఖమ్మం రీజియన్ నుండి అత్యధిక ఓట్ల మెజార్టీని రాష్ట్ర గెలుపుకు బహుమతిగా అందివ్వాలని అందుకు రెండు యూనియన్ల కార్యకర్తలు సమిష్టిగా ఐక్యంగా పనిచేసే విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో టిడబ్ల్యూయు,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ల ఐక్య కూటమి గెలుపు యూనియన్ ల కోసం కాదని మొత్తం ఆర్టీసీ కార్మికులకు సమస్యలు లేని విలీనం,సంపూర్ణ ఉద్యోగ భద్రత,పెరిగిన పనిభారాల తగ్గింపు పట్ల భరోసా కల్పించడానికే ఐక్య కూటమి గెలుపు అని స్పష్టం చేశారు.ఐక్య కూటమి గెలిచిన అనంతరం కూడా కార్మికవర్గ దృక్పథంతో కార్మిక వర్గానికి అండదండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్టీసిలో ఐక్య ఉద్యమాలకు ఐక్యతకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ బ్రాండ్ గా నిలిచిందని,అదేవిధంగా నీతి,నిజాయితీ, నిబద్ధత,క్రమశిక్షణ కలిగిన నాయకుడుగా అశ్వద్ధామ రెడ్డి నిలిచాడని పేర్కొన్నారు. 55 రోజుల ఆర్టీసీ సమ్మెలో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం అశ్వద్ధామ రెడ్డి నిలబడ్డారని పేర్కొన్నారు. ఆర్టీసిలో ఐక్యత అంటే ఆరు సంఘాలు ఒక జేఏసి మరోఆరు సంఘాలు బయట ఉండటం కాదన్నారు.ఐక్యత అంటే ఆర్టీసీలోని కార్మిక సంఘాలన్నీ విశాల దృక్పథంతో కార్మిక వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా ఐక్యంగా పోరాడటం అన్నారు. ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం పట్ల ఎస్ డబ్ల్యూ ఎఫ్ కు టి డబ్ల్యూ యు కు సమగ్రమైన అవగాహన ఉందన్నారు.కార్మికులకు వచ్చే నష్టాలు అంచనా వేయకుండా అవగాహన లేకుండా ఆంధ్ర ఆర్టీసీ లో విలీనం జరిగిన తర్వాత అక్కడ కార్మికులు పోరాటం చేస్తున్నారన్నారు.ఆంధ్రాలో విలీనం తర్వాత ఉద్యోగ భద్రత లేదని,అప్పీలు అవకాశం లేదని,కనీసం టిమ్ కమిషన్ కూడా లేదని?నైట్ అవుట్ అలవెన్సులు కార్మికులు నష్టపోతున్నారన్నారు. అందుకనే కార్మికులకు నష్టం లేకుండా విలీన ప్రక్రియ కొనసాగడం కోసం రాష్ట్రస్థాయి గుర్తింపులో క్లాస్-3 కి గాను తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ను,రీజియన్ స్థాయిలో క్లాస్-6 గుర్తింపు కు గాను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందుకు ఐక్య కూటమి కార్యకర్తలందరూ శక్తివంచన లేకుండా పనిచేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.అర్వినేని కృష్ణ, పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ కార్మికవర్గ దృక్పథం, సమస్యల పరిష్కారం పట్ల అవగాహన,దమ్మున్న నాయకత్వం,పోరాట పటిమ కలిగిన రెండు సంఘాల ఐక్య కూటమి గెలుపు ఆర్టీసీలో చారిత్రక మలుపు కానందున్నారు.ఆర్టీసీ కార్మికులకు మెరుగైన వేతన సవరణ,సమస్యలు లేని విలీన ప్రక్రియ,పనిభారాల తగ్గింపు కోసం భవిష్యత్తులోనూ ఐక్య కూటమి కార్మిక వర్గ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.గుర్తింపు ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకుగాను రీజనల్ స్థాయి ఎన్నికల సమన్వయ కమిటీ,ఎన్నికల కమిటీలను కృష్ణ,సుధాకర్ లు ప్రతిపాదించగా సమావేశం



ఏకగ్రీవంగా ఆమోదించింది.ఐక్య కూటమి ఎన్నికల బహిరంగ సభను సెప్టెంబర్ 29వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్నామని బహిరంగ సభకు రెండు సంఘాల ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.బాణాల రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్ లో జరిగిన మూడు రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మె లో తెలంగాణ మజ్దూర్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రెండు సంఘాలు లేకుండా సమ్మె జరిగేదా? అని ఆర్టీసీ కార్మికులు పరిశీలించాలన్నారు.కార్మికవర్గ ప్రయోజనాల కోసం అందరూ సమ్మెలో పాల్గొనబట్టే కొన్ని విజయాలు సాధించామన్నారు.ప్రధానంగా ఈడీల కమిటీ అంగీకరించిన 17 అంశాల అమలు కోసం పెరిగిన పనిభారాలకు వ్యతిరేకంగా పోరాడకుండా పోరాడే సంఘాలను విమర్శిస్తూ వాట్సప్ వీరులుగా చలామణి అవుతున్న నాయకుల పట్ల ఆర్టీసీ కార్మికవర్గం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఆర్టీసీ వర్కర్ యూనియన్ నాయకులు చీధిరాల శ్రీనివాసరావు,గుర్రం ఉప్పలయ్య,మెరుగు రవీంద్రనాథ్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జె.పద్మావతి,డి.సరిత,గుగ్గిల రోశయ్య తదితరులు ప్రసంగించిన ఈ సమావేశంలో ఎస్ఎన్చారి,పగిళ్లపల్లి నరసింహారావు, రామ్మూర్తి, యుగంధర్, ఎస్వీలు,కిరణ్ బాబు ,బాలకృష్ణ, కోటయ్య, ప్రతాప్, సుధాకర్, దొరబాబు, ఎవీలు, శామ్యూల్,ఐవీలు,గడ్డం వెంకటయ్య,వీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోండికోయ భాషా ప్రామాణీకరణ

○ వర్క్‌షాప్‌కు విస్తృత ఏర్పాట్లు
○ 8 రాష్ట్రాల నుంచి 120 మంది ప్రతినిధుల రాక.. ఏర్పాట్లపై సమన్వయ సమావేశం..



**భద్రాచలం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
గోండి-కోయ భాషా ప్రామాణీకరణ నిఘంటువు వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అధికారులను, కమిటీ సభ్యులను ఆదేశించారు. తెలంగాణతో పాటు మరో ఏడు రాష్ట్రాల నుంచి సుమారు 120 మంది కోయ?గోండి ప్రతినిధులు, ప్రముఖులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రాచలం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహణపై ఐటీడీఏ అధికారులు, కమిటీ సభ్యులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, అస్సాం రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. వర్క్‌షాప్‌కు హాజరయ్యే ప్రతినిధులు, ప్రముఖులు కార్యక్రమం ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా వసతి, భోజనం, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని డేవిడ్ రాజ్ సూచించారు. ఐటీడీఏ అధికారులు, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ రోజువారీ కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఐదు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, ప్రతి ఒక్కరికీ బాధ్యతలు అప్పగించి సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏవో సున్నం రాంబాబు, పీఎంఆర్సీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏటీడీఓ రాధమ్మ, మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, కమిటీ కన్వీనర్ నెహ్రూ, వర్కింగ్ మెంబర్లు కన్నయ్య, రాధాకృష్ణమూర్తి, వెంకటరత్నం, ధారయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక క్యాంపెయిన్

**ఈ నెల 30 వరకు నమోదు ప్రక్రియ.. రైతులందరూ ఫార్మర్ ఐడీ పొందాలి**
**పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో నమోదు చేసుకోవాలి**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
రైతుల కోసం ఈ నెల 30వ తేదీ వరకు ప్రత్యేక ఫార్మర్ రిజిస్ట్రేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. రైతులందరూ తమ వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని ఫార్మర్ ఐడీ పొందాలని వ్యవసాయ అధికారి అనూష, ఏఈఓ సంధ్యారాణి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. రాజపురం గ్రామంలో ఏఈఓ సంధ్యారాణి ప్రత్యేక క్యాంపు నిర్వహించి పలువురు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు ఫార్మర్ ఐడీలను అందజేశారు.ఈ సందర్భంగా ఏఈఓ సంధ్యారాణి మాట్లాడుతూ రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ వ్యవసాయ పథకాలు, సేవలను పొందేందుకు అవసరమైన గుర్తింపు ఏర్పడుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్‌తో సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌లో పలువురు రైతులు పాల్గొని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.




## భూపాలపట్నం గ్రామపంచాయతీలో
# రహదారిపై నిలిచిన వర్షపునీరు

○ తక్షణమే స్పందించిన సర్పంచ్ స్వప్న
○ పనులను పరిశీలించిన ఎంపీడీవో సంకీర్త్

**పినపాక, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
పినపాక మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీ పరిధిలో భారీ వర్షాల కారణంగా రహదారిపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం గుర్తించిన సర్పంచ్ స్వప్న వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నీరు నిలిచిన ప్రాంతంలో అవసరమైన చర్యలు చేపట్టారు. చేపట్టిన పనులను ఎంపీడీవో సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. దీంతో స్థానికులు సర్పంచ్, అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.






## ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి )**
ఖమ్మం పట్టణంలోని శ్రీమంతా హాస్పిటల్, సాయి మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ల ను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు సందర్శించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హాస్పిటల్‌లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు మరియు సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్సా విధానం, ఆసుపత్రి నిర్వహణ, రిజిస్టర్లు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులు, ప్రయోగశాల, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించి, అవసరమైన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్‌లో నిబంధనల ప్రకారం అవసరమైన రికార్డులు, అనుమతులు, వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది అర్హత ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సూచించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత మరియు ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందించే వైద్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత మరియు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ డి. రామారావు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత చట్టాలు మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ మోతియా, డాక్టర్ ఐ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, డీఈవో రాజేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



**వందేమాతరం నినాదంతో మార్మోగిన బూర్గంపహాడ్ శిశు మందిర్**
**150 ఏళ్ల గేయానికి ఘనంగా సామూహిక గానం**

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 25 (జనంసాక్షి)**
వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బూర్గంపాడులోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక గానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఆచార్య బృందం, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వై. వెంకటేశ్వర్లు (వై.వి.), గోవర్ధన్‌తో పాటు కమిటీ సభ్యులు గౌరీ మాధవి, ప్రధాన ఆచార్యులు, ఆచార్య బృందం, పేరెంట్స్ పాల్గొన్నారు. వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర చటర్జీ గురించి వై. వెంకటేశ్వర్లు విద్యార్థులకు వివరించారు. గేయం ప్రాధాన్యతను, దేశభక్తి భావాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించు కోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు కలిసి వందేమాతరం సామూహిక గానం నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఆచార్య బృందం, విద్యార్థులకు పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ ఎస్ ఎన్ కార్మికుల బకాయిలపై ఎమ్మెల్యేకు వినతి



**టేకులపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
కోయగూడెం ఓపెన్ కాస్ట్ లోని ఎల్ ఎస్ ఎన్ ఓ బి కార్మికులకు రావలసిన బకాయిలపై స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్యకు ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. కార్మికులకు బకాయిలు చెల్లించకుండా వాహనాలను తరలించకపోవడం కోసం భారీ యంత్రాలను సిద్ధం చేసుకున్నారని, అట్టి యంత్రాలకు అనుమతి ఇవ్వకుండా తమ ద్వారా సింగరేణి అధికారులకు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగిందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు, పోలీస్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి ఉన్నామని ఎమ్మెల్యేకు వివరించారు. ఎలాంటి ఫలితం లేకపోగా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యం దొంగ చాటుగా మిషన్లను తరలించక పోవడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కార్మికులకు అన్యాయం చేసే అలాంటి ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యే కు వివరించడంతో సానుకూలంగా స్పందించారని ప్రసాదు తెలిపారు.ఈ కార్యక్రమంలో గన్న,రఘురాం లక్ష్మయ్య, సక్రాం,వస్రాము,రమేష్, లాలయ్య, రత్నాచారి,శ్రీను,మోహన్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తజనం**



**భద్రాచలం సెప్టెంబరు 25 (జనంసాక్షి):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారి నిత్యకల్యాణం శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణ క్రతువును నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి కల్యాణ ఘట్టాలను తిలకించిన భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు.

# ప్రాణవాయువుపై గొడ్డలి వేటు

- ఖమ్మం ఎల్ఐసీ కార్యాలయంలో పచ్చదనానికి ఉరి..
- దశాబ్దాల నాటి వృక్షాలు నేలమట్టం
- నగరపాలక సంస్థ, అటవీశాఖల అనుమతుల ఊసేది?
- సామాన్యుడి వాహనాలకు నీడనిచ్చే చెట్ల తొలగింపు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఒకవైపు భానుడి భగభగలు.. మరోవైపు గ్లోబల్ వార్మింగ్, ఎల్ నినో ఎఫెక్ట్‌తో రోజురోజుకూ మండిపోతున్న ఎండలు.. కాస్త నీడ దొరికితే చాలు ప్రాణం లేచి వస్తుందనుకునే విపత్కర పరిస్థితుల్లో.. ఖమ్మం నగరంలోని భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) కార్యాలయ ప్రాంగణంలో దారుణం చోటుచేసుకుంది. సుమారు 15 ఏళ్లుగా ఆఫీసుకు వచ్చే వేలాది మంది పాలసీదారులు, ఏజెంట్లు, ఉద్యోగులకు స్వచ్ఛమైన ప్రాణవాయువును, చల్లని నీడను అందించిన నిలువెత్తు మహావృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికివేశారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణ కోసం ఊరూవాడా ప్రచారం చేస్తుంటే.. ఒక ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థలోనే ఇలాంటి వికృత చర్య చోటుచేసుకోవడం విమర్శలకు తావిస్తోంది.

**పచ్చదనమా నువ్వెక్కడ?**
రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం అమల్లో ఉన్న 'వాల్టా' (తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్-2002) చట్టం ప్రకారం ప్రభుత్వ ఆఫీసైనా, ప్రైవేట్ ప్రాంగణమైనా సరే చెట్లను నరకాలంటే స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ లేదా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ వద్ద ముందస్తు అనుమతి తప్పనిసరి. ఒకవేళ భవన నిర్మాణాల కోసమో, ఇతర అభివృద్ధి పనుల కోసమో తొలగించాల్సి వచ్చినా, ఆ చెట్ల స్థానంలో కనీసం మూడు నుంచి ఐదు రెట్ల కొత్త మొక్కలు నాటాలని లేదా ఆధునిక పద్ధతుల్లో రీప్లాంటేషన్ చేయాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఎల్ఐసీ కార్యాలయంలో అలాంటి ప్రాథమిక నిబంధనలు పాటించారా?.. మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి పత్రాలు ఉన్నాయా?.. నిబంధనలను తుంగలో తొక్కి గుట్టుచప్పుడు కాకుండా మొదళ్లకే ఎసరు పెట్టారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**సామాన్యులకు నీడ కరవు**
ఈ వ్యవహారంలో పక్షపాత ధోరణి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి. కార్యాలయంలో నిత్యం సేవలందించే చిరుద్యోగులు, ఏజెంట్లు, పాలసీ పనులపై వచ్చే సామాన్య పౌరులు తమ కార్లను, బైకులను ఎండ తీవ్రతకు పాడవకుండా కాపాడుకునేందుకు ఈ చెట్ల నీడనే ఆధారంగా చేసుకునేవారు. ఇప్పుడు ఆ కాస్త సహజ నీడను కూడా లేకుండా చేయడంతో, ఆఫీసు ప్రాంగణమంతా నిప్పుల కుంపటిలా మారిపోయింది. ఎండ వేడికి తారు రోడ్లే కరిగిపోయే ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ఈ రోజుల్లో, ఉన్న చెట్లను నరికేసి వాహనాలను, మనుషులను ఎండల పాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందే**
ఒక మహావృక్షం ఎదిగి గాలిని శుద్ధి చేయడానికి రెండు దశాబ్దాలు పడితే, స్వార్థపూరిత కారణాలతో గంటల వ్యవధిలోనే కూల్చేయడంపై నగరంలోని పర్యావరణ, వృక్ష ప్రేమికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్ల తొలగింపునకు అనుమతి ఇచ్చింది ఎవరు? దీని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? అనే విషయాలపై ఎల్ఐసీ యాజమాన్యం, నగరపాలక అధికారులు పారదర్శకమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చట్టపరంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

**సమస్యల నివారణ కోసమే చెట్ల తొలగింపు: బాలాజీ నాయక్, ఎస్ బి ఎం, ఎల్ఐసీ, ఖమ్మం**
కార్యాలయ భద్రత, నిర్వహణ సమస్యల దృష్ట్యానే ప్రాంగణంలోని చెట్లను తొలగించాల్సి వచ్చిందని ఎల్ఐసీ ఎస్ బి ఎం బాలాజీ నాయక్ స్పష్టం చేశారు. చెట్ల కొమ్మలు పెద్దవిగా ఎదిగి, వాటి ద్వారా మహిళా ఉద్యోగుల విశ్రాంతి గదుల్లోకి (వాష్‌రూమ్‌లు) పాములు చొరబడుతుండటంతో సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే భారీగా పెరిగిన వృక్షాల వేర్లు పార్కింగ్ ఫ్లోరింగ్ టైల్స్‌ను దెబ్బతీయడంతో పాటు, సెప్టిక్ ట్యాంక్‌లోకి చొచ్చుకుపోయి లీకేజీ సమస్యకు దారితీశాయని వివరించారు. గతంలో మామిడికాయలు పక్కింటి వాషింగ్ మెషీన్‌పై పడి సమస్య తలెత్తిన ఉదంతాన్ని ప్రస్తావించారు. కార్యాలయ లీగల్ అధికారి, ఓఎస్ లతో కలిసి సమీక్షించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఖాళీ స్థలంలో ఎర్రమట్టిని నింపి, కార్యాలయ సుందరీకరణలో భాగంగా ఆకర్షణీయమైన పూల మొక్కలను నాటి పెంచుతామని ఆయన పేర్కొన్నారు.



# గోళ్ళ వెంకటేశ్వరకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా జనంసాక్షి
సెప్టెంబర్ 25న వైరామండలం సిరిపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు గొల్ల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించాడు. వెంకటేశ్వర్లు మరణ వార్త తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సిరిపురం వెళ్లి వెంకటేశ్వర్లు భౌతిక గాయం వద్ద పూలమాలేసి నివాళులర్పించారు.అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఓదార్చారు.వెంకటేశ్వర్లు కి నివాళులర్పించిన వారిలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చ బుజ్జి, మట్టూర్ వెంకటేశ్వరావు, దొడ్డ పుల్లయ్య,దాసరి దానియేలు,పమ్మి అశోక్, చెరుకూరి కిరణ్, మట్టూరి శీను, సిరిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు కూరాకుల ప్రసాద్, వార్డు మెంబర్ మున్నా,మట్టూరి నాగేశ్వరరావు, గాలి శ్రీనివాసరావు, మొక్క గోపాలకృష్ణ,కూరాకుల గోపి,పుష్పావతి,జమీల్,మచ్చ వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ మున్నా తదితరులు ఉన్నారు.

# భద్రాచలానికి 3వ అదనపు కోర్టు

**- బార్ అసోసియేషన్ హర్షం.. కోర్టు ప్రాంగణంలో సంబరాలు**



**భద్రాచలం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
భద్రాచలంలో మూడో కోర్టుగా జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ .59పై భద్రాచలం బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు స్వీట్స్ పంచుకుని ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత ప్రజలు, గిరిజనులు, పేదల న్యాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు కోర్టు మంజూరుకు కృషి చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావులకు ధన్యవాదాలు తెలిపారు.భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం విస్తారంగా ఉండటంతో దూర ప్రాంతాల నుంచి కోర్టుకు వచ్చే గిరిజనులు, పేద ప్రజలకు అదనపు కోర్టు ద్వారా కేసుల విచారణ వేగవంతమై న్యాయం త్వరగా అందే అవకాశం ఉంటుందని న్యాయవాదులు పేర్కొన్నారు. అలాగే న్యాయవాదులకు కూడా ఇది వృత్తిపరంగా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. "భద్రాచలంలో జిల్లా అదనపు కోర్టు సాధన దిశగా ఇది తొలి బలమైన అడుగు. న్యాయవాదుల ఐకమత్యమే మన బలం" అని పేర్కొంటూ, భవిష్యత్తులో జిల్లా అదనపు కోర్టు సాధన కోసం ఐక్యంగా కృషి చేస్తామని బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తాతా లలిత, మాజీ అధ్యక్షుడు టి.చైతన్య, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, వైఎస్ఆర్ శర్మ, అవులూరి సత్యనారాయణ, పా.మరాజు తిరుమలరావు, కె.అరుణశ్రీ, ఎంవీ రమ, బండారు రమేష్, ఉప్పునాగేంద్ర, దాట్ల సంధ్య, రవితేజ, బీవీ కార్తీక్, బి.రామకృష్ణ, కొత్తపల్లి రాంబాబు, గాయత్రి, వై.రాజేష్, కోరాడ శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియం.. సంస్కృతికి సజీవ సాక్ష్యం

- విద్యార్థులకు పాతతరం గిరిజన జీవన విధానంపై అవగాహన
- ఐటీసీ పబ్లిక్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిటుకుల ప్రశాంత్

**భద్రాచలం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసిన కళాఖండాలు, పురాతన వస్తువులు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని ఐటీసీ భద్రాచలం పబ్లిక్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిటుకుల ప్రశాంత్ అన్నారు. శుక్రవారం ఐటీసీ పబ్లిక్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బందితో కలిసి గిరిజన మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియంలో ప్రదర్శించిన గిరిజనుల జీవన విధానం, ఆచారాలు, సంప్రదాయాలు, వేషధారణ, పనిముట్లు, పాతకాలపు వస్తువులను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కనుమరుగవుతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను నేటితరం విద్యార్థులకు పరిచయం చేసేలా మ్యూజియంలో కళాఖండాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి కళాఖండానికి సంబంధించిన చరిత్ర, వివరాలను తెలుగులో పొందుపరచడం వల్ల విద్యార్థులకు సులభంగా అర్థమవుతున్నాయని తెలిపారు.



పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీల ద్వారా మ్యూజియం సందర్శనకు అవకాశం కల్పిస్తే గిరిజన సంస్కృతి, భాష, సంప్రదాయాలపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు. కోయ భాష పరిరక్షణకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు శిరీష రాజా, ఉపాధ్యాయినీలు రాజీబా, వల్లి మంజరి, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత యూనిఫామ్‌తో విద్యార్థుల్లో సమానత్వం-ఆత్మవిశ్వాసం

**టేకులపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫామ్, టై, బెల్ట్‌లను శుక్రవారం మండల ప్రాథమిక పాఠశాల వాగొడ్డు తండా పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు భూక్యా వీరన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందించడం వల్ల ప్రతి విద్యార్థిలో సమానత్వం, ఐక్యత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఒకే విధమైన యూనిఫామ్ ధరించడం ద్వారా "అందరం ఒక్కటే" అనే భావన బలపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని లక్ష్మ ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు భూక్యా వీరన్న మాట్లాడు తూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సౌకర్యాన్ని వారికి చేరేలా పాఠశాల తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ యూనిఫామ్‌ను శుభ్రంగా ధరించి పాఠశాలకు హాజరై, చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలే మన బడి?నాణ్యమైన విద్యే మన లక్ష్యం అనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రీ ప్రైమరీ టీచర్స్ మాలోత్ రాణి, మాలోత్ చైతన్య ,లకావత్ భాను ప్రియ, విద్యార్థు లు పాల్గొన్నారు.

## బెండాలపాడులో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ

**చంద్రుగొండ, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**



మండలంలోని బెండాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ (ఏవో) పాల్గొని రైతుల వివరాలను నమోదు చేశారు. జిల్లా దిశ కమిటీ సభ్యుడు బొర్రా సురేష్ సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగింది. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతు, భూమి, పంటలకు సంబంధించిన వివరాలను ఒకే డిజిటల్ రికార్డుగా నమోదు చేసి, ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రుణాలు, పంట బీమా వంటి ప్రయోజనాలను సులభంగా అందించేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు

### శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా వేడుకలు

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**




వందేమాతరం గీతానికి 150 వసంతాలు పూర్తయిన శుభ సందర్భంగా "వందేమాతరం జయంతి" ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. 1875వ సంవత్సరంలో బంకిం చంద్ర ఛటర్జీ 'ఆనంద్ మఠం' అనే నవలలో వందేమాతరం గీతాన్ని రచించారని, "వందేమాతరం అంటే ఓ తల్లి నీకు వందనము" అని దేశాన్ని తల్లిగా భావించే గొప్ప సంస్కృతిని ఇది చాటిచెప్పడమే కాక స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తిదాయక నినాదంగా మారిందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి గళాలతో వందేమాతర గీతాలాపన చేయించారు. ఇందులో భాగంగ "ఏక కాలం, ఏక లయ, ఏక స్వరం" అనే నినాదంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో వందేమాతరం గీతం ప్రాముఖ్యతను చాటడానికి 'విద్యా భారతి - నమామి భారతం' ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌తో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆకుల ఆనంద్, ప్రధానోపాధ్యాయురాలు జె. సుజాత, ఉపాధ్యాయ బృందం, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, 4వ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, పూర్వ విద్యార్థులు అపర్ణ, సూర్యనారాయణ, రాంకోటి రమేష్, గంధం రామంరావు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం ఈ కార్యక్రమంలో 350 మంది పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## గణేశ్వరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**రఘునాథపాలెం, సెప్టెంబర్ 25(జనంసాక్షి)**



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భుక్య నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ వల్లూరి శ్రీనివాసరావు, గ్రామశాఖ అధ్యక్షుడు గాజుల రమేష్, ఉపాధ్యక్షుడు, యూత్ ప్రెసిడెంట్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయకుడి లడ్డుకు భారీ డిమాండ్..

### ○ ప్రసాదాన్ని సొంతం చేసుకున్న పూర్ణచంద్రరావు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక తాళ్లగొమ్మూరు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి లడ్డు ప్రసాదం వేలం పాట భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. లడ్డు ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో చల్లకోటి పూర్ణచంద్రరావు రూ.51 వేలతో లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. స్వామివారి ప్రసాదాన్ని పొందడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినాయకుడి అనుగ్రహంతో తన కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## విప్లవ యోధుడు భగత్‌సింగ్

### - పీడీఎస్యూ, పీవోడబ్ల్యూ, పీవైఎల్ సెమినార్‌లో వక్తలు




**ఖమ్మం, (జనంసాక్షి) :**
దేశ విముక్తి, ప్రగతిశీల సమాజ స్థాపన కోసం నిండు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన మహోన్నత విప్లవకారుడు భగత్‌సింగ్ అని పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పీవోడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, రాష్ట్ర నాయకురాలు శోభ, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భరత్ కొనియాడారు. భగత్‌సింగ్ 119వ జయంతి వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలో పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ అధ్యక్షతన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే సమరశీల నినాదంతో కోట్లాది మందిలో విప్లవ స్ఫూర్తిని రగిల్చిన ఘనత భగత్‌సింగ్‌కే దక్కుతుందన్నారు. నాటి సామ్రాజ్యవాద పాలన నుంచి నేటి పెట్టుబడిదారీ, మతోన్మాద, కుల వ్యవస్థల వరకు సమాజాన్ని పట్టిపీడిస్తున్న జాడ్యాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థి లోకం పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన ఆయన త్యాగనిరతిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు నేలపై భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ చరిత్రలను యువత తెలుసుకుంటే తిరగబడతారనే భయంతో పాలకులు వారిని పెడదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాల మాయాజాలంలో యువతను ముంచెత్తి సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రశ్నించే గొంతుకలుగా మారాలని కోరారు. కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కార్యదర్శి ధరణ్, పీడీఎస్యూ నాయకులు మురళి, స్టాలిన్, చిట్టిబాబు, ప్రవళిక, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలపై ఆరా

### ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారిణి

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్25 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ భద్రాచలం చందన. యస్ దమ్మపేట పాల్వంచ సహాయ సంక్షేమ శాఖ అధికారి యస్. చంద్రమోహన్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు 10వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను సిలబస్ పూర్తి అయ్యిందా అని అడిగి తెలుసుకున్నారు. తరువాత 9వ ,8వతరగతి వారధి ఎలా ఉంది అని సిలబస్ పూర్తి చేశారా అని వారితో పాటు రెగ్యూలర్ సిలబస్ పూర్తి అయ్యిందా అని అడిగారు తరువాత 7నుండి 3వ తరగతి విద్యార్థులను చదివించారు మరియు ఉద్దీపకం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వంటశాల వద్దకు వెళ్లి భోజనం, కూర, పప్పు, పెరుగు రుచి చూశారు. వంటగదిని శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్ (సముదాయం)పరిశీలించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి బాలికల మరుగు దొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలి వారు అన్నారు. ఉపాధ్యాయులకు టాయిలెట్ బాత్ రూం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు వారికి విన్నవించారు. ఈ విషయమై పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చెన్నారావు, పాఠశాల యచ్ డ్బ్యూ ఎ. కల్యాణి ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి.నర్సయ్య,బి.కిషన్,కె.సురేష్, రఘు,యమ్ గంగ





,ఈ, జ్యోతి, ఆదిలక్ష్మి, సరస్వతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.






# రైతు కూలీల బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగో జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించనున్న రైతు కూలీల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. ఉమర్ పిలుపునిచ్చారు. చంద్రుగొండ మండలంలోని కరిశెనబోడు, వెంకటయ్య తండా, బాల్యతండా, వంక నెంబర్ ఆదివాసీ గూడాలు, బంజారా తండాల్లో గ్రామ నాయకత్వాలు, ప్రజలతో కలిసి గ్రూపు సమావేశాలు నిర్వహించి విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రతి గ్రామం నుంచి ఇంటికొకరు చొప్పున ఖమ్మం సభకు తరలివెళ్లేందుకు ప్రజలు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సీజన్‌లో పత్తికి క్వింటాలుకు రూ.10 వేల మద్దతు ధర ప్రకటించి, కాటన్ కార్పొరేషన్ ద్వారా పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విదేశీ వాణిజ్య అసమాన ఒప్పందాలను రద్దు చేసి రైతులను రక్షించాలని కోరారు. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దరావత్ బాలు, తాటి రాములు, మాలోతు రాము, లకావత్ రమేష్, ఇస్లావత్ ధన్జ, ధరావత్ శంకర్, ధరావత్ లక్ష్మి, మాలోత్ క్రాంతి, ఇస్లావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**పలు గణేష్ మండపాల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు**

**జనంసాక్షి, మిర్యాలగూడ:**
నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. మండపాల్లో కొలువుదీరిన శ్రీ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృపతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.
ఎమ్మెల్యే పలు మండపాలను సందర్శించడంతో నిర్వాహకులు, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# మధిరకు మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

**మధిర, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
మధిరకు ప్రభుత్వం మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 200 సివిల్ అండ్ క్రిమినల్, అదనపు కోర్టులు మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఖమ్మం కు ఆరు, మధిరకు ఒకటి, సత్తుపల్లి కి ఒకటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మధిరకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయడం పట్ల కోర్టు మధిర బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చావలి రామరాజు, న్యాయవాది గంధం శ్రీనివాసరావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కుకు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

**మధిరలో ఐదుకు చేరిన కోర్టుల సంఖ్య**

ప్రభుత్వం మధిరకు మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మంజూరు చేయటంతో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సంఖ్య మూడుకు, మొత్తం కోర్టుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, ఇప్పటికే ఉండగా కొత్తగా మరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయింది. ఇవి కాకుండా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ (సబ్ కోర్ట్) ఇప్పటికే ఉన్నాయి. వీటితో కలిపి మదిరలో కోర్టుల సంఖ్య ఐదుకు చేరినట్లు అయింది.

## 27న భువనగిరిలో టీయూఎఫ్ ఆవిర్భావ వేడుకలు



**ఖమ్మం, (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ నెల 27న భువనగిరిలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఫోరం పాలేరు నియోజకవర్గ కన్వీనర్ ఎదురుగట్ల చిట్టిమల్లు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం 11 గంటలకు భువనగిరిలోని జిట్టా బాలకృష్ణారెడ్డి లక్ష్మీనరసింహ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్యమకారుల సంక్షేమం, హక్కుల సాధన దిశగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం ఛైర్మన్ డాక్టర్ పాలకుర్తి కృష్ణ పిలుపు మేరకు జిల్లా నుంచి ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు తాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వేషధారణలో హాజరుకానున్నట్లు చిట్టిమల్లు పేర్కొన్నారు.



# సామాజిక సేవకు విద్యార్థులు ముందు ఉండాలి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి)**
డిగ్రీ లో చేరిన విద్యార్థులు సామాజిక సేవ లో ముందుండాలని స్థానిక ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.నరసమ్మ అన్నారు. జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కలిగించారు. సేవాపథకం లక్ష్యాలు వాటి ప్రాధాన్యతలను వివరించారు. కార్యక్రమంలో ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య,డా.ధర్మయ్య ,డా. లక్ష్మణరావు అధ్యాపకులు డా. వైరవివర్ధన్, పి.నరసింహారావు, బి.వెంకటేశ్వర్లు,బం ఎం.వి.రమణ, వేణు మాధవ్ నాగలక్ష్మి అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి పై కదిలిన యంత్రాంగం

**'జనంసాక్షి' కథనానికి స్పందన.. విచారణకు ఆదేశం**

**ఖమ్మం, (జనంసాక్షి) :**


వసతిపై కొరవడిన పర్యవేక్షణ
జనంసాక్షి
22 Sep 2026 - Page 1
https://epaper.janamsakshi.org/clip/551723

జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో పాలనా పర్యవేక్షణ లోపాలు, మెనూ అమలులో అవకతవకలపై జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈనెల 22వ తేదీన 'వసతిపై కొరవడిన పర్యవేక్షణ' శీర్షికన 'జనంసాక్షి'లో ప్రచురితమైన కథనంపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ పి.శ్రీజ స్పందించి సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఏటీడీవో సహా కీలక పోస్టు ఖాళీగా ఉండటం, ఇన్-ఛార్జుల పాలన వల్ల పర్యవేక్షణ కొరవడటం, ఆహార పట్టిక సరిగ్గా అమలు కాకపోవడం మరియు విద్యార్థుల మధ్య ఘర్షణలు తలెత్తడంపై విచారణ అధికారిగా ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్సీవో)ను నియమించారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి, వార్డెన్ల హాజరు, మెనూ అమలు, సరుకుల నిర్వహణను పరిశీలించి వారం రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ప్రారంభించిన సంవత్సరంలోనే మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లీకేజీ లు:సిపిఎం

**సరైన సిబ్బంది లేక ప్రజల అనేక ఇబ్బందులు**

**మధిర, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**
మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభించిన సంవత్సరంలోపే ఒక్కరోజు కురిసిన వర్షానికి లీకేజీలతో, ప్రమాదకరంగా మారిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నీ సిపిఎం బృందం శుక్రవారం బిల్డింగ్ యొక్క పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో రోగులకు ఉపయోగకరంగా ఉండేటట్లుగా 34 కోట్ల రూపాయలతో ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉండటమే కాకుండా కోట్ల రూపాయలతో కట్టిన బిల్డింగు ఒక్కరోజు వర్షానికి లీకులు తోపాటు ప్రమాదకరంగా ఉంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 కోట్ల రూపాయలతో బిల్డింగ్ నిర్మాణాన్ని మరియు 4 కోట్ల రూపాయలతో మెటీరియాలని సమకూర్చి మధిర ప్రాంతానికి మరియు ఆంధ్ర సరిహద్దు లోని చుట్టుపక్కల గ్రామాలకు రోగుల వైద్య నిమిత్తం విశాలంగా ఏర్పాటుచేసిన వైద్యశాలలో రోగులు మాత్రం అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో 54 మంది డాక్టర్స్ ఉండవలసిన ఉండగా కేవలం 19 మంది మాత్రమే ఉన్నారని ఏ ఒక్క డిపార్ట్మెంట్ కి సంబంధించి కూడా సరిపోను సిబ్బంది లేరని ముఖ్యంగా స్టాఫ్ నర్స్ కొడతా విపరీతంగా ఉందని, ఆపరేషన్ థియేటర్లో 3 ఉండగా ఒకటి మాత్రమే ఉపయోగం లో ఉందని దానిలో కూడా గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడానికి 3 గైనకాలజిస్టు ఉండవలసి ఉండగా ఒక్క గైనకాలజిస్ట్ కూడా లేరని దీని ద్వారా స్త్రీలు ఆపరేషన్ కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చిన్నచిన్న ట్రీట్మెంట్ లు కూడా ఇక్కడ ఉన్న డాక్టర్స్ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అదేవిధంగా ఇక్కడ వైద్యులు సకాలంలో హాస్పిటల్ కి రాకపోవడం మరియు వీరికి ప్రైవేటు హాస్పిటల్స్ ఉండటంవల్ల ఇక్కడ వైద్యం సరిగా నిర్వహించడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు సరైన వైద్యం అందించక పోవటమే కాకుండా కోట్ల రూపాయల దుర్వినియోగం అయ్యాయని ఆసుపత్రి నిర్మించిన కాంట్రాక్టర్లు నాశరంగ నిర్మించారని దీనిపై అధికారుల పర్యవేక్షణ లేదని అందుకనే నిర్మించిన కొద్ది కాలానికే లీకలతో బిల్డింగ్ కురుస్తుందని, అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి చిట్టప్రక్కల మురికినీరుతో చెరువులు తరిపించిన విధంగా ఉన్నాయని, శుభ్రంగా ఉండవలసిన ప్రభుత్వ ఆసుపత్రి అస్తవ్యస్తంగా ఉందని తెలిపారు. ఈ



100 పడకల ఆస్పత్రిలో నాలుగు కోట్ల రూపాయల మెటీరియల్స్ రావల్సి ఉండగా ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులను అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు 300 నుండి 500 వరకు పేషెంట్లు వస్తున్నారని, పేషెంట్లకు అనుగుణంగా వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాల నెరవేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ మండల కార్యదర్శి పడకంటి మురళి, మందా సైదులు,డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, కిషోర్,శివయ్య తదితరులు పాల్గొన్నారు.



## అర్వపల్లి వై జంక్షన్ లో అక్టోబర్ 1న మాజీ మంత్రి దామోదరరెడ్డి విగ్రహ ఏర్పాట్లు

**అర్వపల్లిలో అక్టోబర్ 1న మాజీ మంత్రి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే**

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దరూరి యోగానందాచార్యులు తెలిపారు. అర్వపల్లి వై జంక్షన్‌లో జరుగుతున్న ఆర్డీఆర్ విగ్రహ ఏర్పాటు పనులను శుక్రవారం పరిశీలించారు. దామోదర్ రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గోదావరి జలాల సాధకుడు ఆర్డీఆర్‌ను ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మరువలేరని చెప్పారు. ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, కుంభం బన్ని, నాయకులు పాల్గొన్నారు.


## ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు

**సూర్యాపేట(జనంసాక్షి):**
సినిమా రంగ పాటలు ఉన్నంతకాలం గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉంటాడని మనమ్ వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్నేహనిలయంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతిని పురస్కరించుకొని బొమ్మల నాగరాజు ఆధ్వర్యంలో వయోవృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వేల పాటలను ఆలపించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భూక్య కౌసల్య, రాపర్తి భవాని శ్రీనివాస్, కొణతం రాజేష్ రెడ్డి,నాయకులు మహేష్, రావుల జానయ్య, చింతరాజు, అల్వాల ఉపేందర్,వడ్డే సుధాకర్, కోమిరిశెట్టి రవి,రావుల రాజు,భాస్కర్,సంతు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## లోయపల్లి గ్రామవాసికి రూ. 2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పంపిణీ

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన మంచాల నరేష్ నరాలకు సంబంధించిన వ్యాధితో అనారోగ్యానికి గురికాగా ఆపరేషన్ కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.50లక్షలు ఎల్ఓసీ మంజూరు కాగా శుక్రవారం మంజూరు పత్రాన్ని బాధితుడి కుటుంబీకులకు టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందుల సూర్య కిరణ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు అంజి పాల్గొన్నారు.



## బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా రావాలని రెండు నెలలుగా కొనసాగుతున్న ఉద్యమాన్ని ఆధారం చేసుకుని ఆశిస్తున్న సూర్యాపేట ప్రజల ఆకాంక్షను నిర్లక్ష్యం చేస్తున్న నేతల ఇళ్ల ముట్టడి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కోసం బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో భాగంగా శుక్రవారం 43వ రోజు మాస్ లైన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి వెంట సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వస్తుందని ఆశిస్తున్న ప్రజలకు నేతలు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. ఉద్యమ కమిటీ చేపట్టే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని, బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి సహకరించాలని కోరారు. ఈ దీక్షలో పార్టీ పట్టణ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పేర్ల నాగయ్య, ఎర్ర అఖిల్ ,గులాం హుస్సేన్, శేషగిరి, పద్మ, చంద్రకళ సంతోషిమాత,పద్మ, శోభన్ రెడ్డి, గొడ్డలి నర్సన్న, లింగయ్య, ఐతరాజు వెంకన్న పాల్గొన్నారు. వీరికి పెద్దిరెడ్డి రాజా, ధర్మార్జున్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినాల కృష్ణారావు,చలమల నరసింహ, వెలుగు వనిత, డేవిడ్ కుమార్, బూర వెంకటేశ్వర్లు, జీడి బిక్షం,నారబోయిన కిరణ్ కుమార్,జర్నలిస్టులు భూపతి రాములు, యాదగిరి, మట్టిపల్లి సైదులు, వేల్పుల వెంకన్న, సకినాల కృష్ణ, జహంగీర్, బయ్య మల్లికార్జున్ సంఘీభావం తెలిపారు.

## హాలియా మున్సిపాలిటీలో చేయూత పెన్షన్ల ఎంక్వయిరీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

ఆర్య జనంసాక్షి సెప్టెంబర్ 25



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చేయూత పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా, హాలియా పురపాలక సంఘం పరిధిలో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారుల ఎంక్వయిరీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు పట్టణంలోని వివిధ వార్డుల్లో జరుగుతున్న పెన్షన్ దరఖాస్తుదారుల ఎంక్వయిరీ ప్రక్రియను పరిశీలించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులను గుర్తించే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలను పరిశీలించాలని సూచించారు. చైర్మన్ గారితో పాటు స్పెషల్ ఆఫీసర్ చింతపల్లి రవీందర్ , సంబంధిత వార్డు ఆఫీసర్లు కలిసి అన్ని వార్డుల్లో నూతనంగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎంక్వయిరీ ప్రక్రియలో పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలని, ఎటువంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని అధికారులకు చైర్మన్ సూచించారు.



## అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

జాజిరెడ్డిగూడెం మండల **(జనంసాక్షి):**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వయోవృద్ధులు, సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి పోషకాహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, అసాంక్రమిక వ్యాధుల నివారణ నియంత్రణపై అవగాహన కల్పించారు. వయోవృద్ధులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్, సీహెచ్ ఓ ఎం. బిచ్చు నాయక్, సూపర్ వైజర్ వి. లలిత, నర్సింగ్ ఆఫీసర్ ఎం . మాధవి, ఫార్మసీ ఆఫీసర్ అనూష, వయోవృద్ధులు, పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.



## రూ. 50,116 లకు వినాయక లడ్డు దక్కించుకున్న దోటి రవి-జ్యోతి దంపతులు

**గుర్రంపోడు, సెప్టెంబర్ 25, (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న వినాయకుడి లడ్డు వేలం పాటను గ్రామస్తుల మధ్య ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీ వేలంలో గ్రామానికి చెందిన దోటి రవి – జ్యోతి దంపతులు అత్యధికంగా రూ. 50,116 (యాభై వేల నూట పదహారు రూపాయలు) పలికి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. దేవాలయ అర్చకులు కొప్పోజు నాగరాజు నేతృత్వంలో గత తొమ్మిది రోజులుగా ఈ లడ్డుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డును దక్కించుకున్న అనంతరం దోటి రవి–జ్యోతి దంపతులు తమ కూతురు చరణ్య, కుమారుడు నయాన్, తల్లి రావులమ్మ మరియు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని విఘ్నేశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దోటి రవి మాట్లాడుతూ.. నవరాత్రుల మహోత్సవాల్లో భాగమైన వినాయకుడి లడ్డు ప్రసాదం తమకు దక్కడం పూర్వజన్మ సుకృతమని, స్వామివారి ఆశీస్సులతో తమ కుటుంబంతో పాటు గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని తాము ప్రార్థించినట్లు హర్షం వ్యక్తం చేశారు.



## అక్టోబర్ 5న జరిగే బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ కరపత్రాల ఆవిష్కరణ

**మోటకొండూరు/సెప్టెంబరు 25(జనం సాక్షి):**
దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుంచి భువనగిరి వరకు నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులకు అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని, అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, జిల్లా గౌరవాధ్యక్షులు పోలేపాక బిక్షపతి పాల్గొన్నారు. అలాగే జిల్లా, మండల స్థాయి నాయకులు బొట్ల అనిల్, వెల్మజాల యాదయ్య, కలకుంట్ల రమేష్, బైరపాక సురేష్, వంగపల్లి చిరంజీవి, ముద్దేపాక కృష్ణ, కూరేళ్ల మచ్చగిరి, ఇటికాల బాలరాజు, బోగారం మురళి, జేరిపోతుల గిరి, దత్తారం నరేష్, గంధమల్ల చంద్రయ్య, కొల్లూరి మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

### మండల విద్యాధికారి కే శ్రీనివాస్

**తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 70వ ఎస్‌జీఎఫ్ఐ (ఎఉఈఐ) నియోజకవర్గస్థాయి క్రీడోత్సవాలను మండల విద్యాధికారి కే శ్రీనివాస్ సామాజిక సేవకుడు పగడాల సైదులు యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి క్రీడోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , మత్స్యకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ ముదిరాజ్, రిటైర్డ్ పీఈటీ పసుపులేటి నరసింహారావు, పీడీలు సత్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీఈటీలు, మహిళా పీఈటీలు, గ్రామస్తులు నల్లబోతు వెంకటేశ్వర్లు, జూపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.



### ఖమ్మం ఖిల్లా ను సందర్శించిన యువ టూరిజం క్లబ్

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** స్థానిక ఎస్ ఆర్ బి జివిన్ ఆర్ కళాశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు శుక్రవారం నాడు ఖమ్మం లో గల చారిత్రక ఖిల్లా ను సందర్శించారు. రానున్న ఆదివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని హెరిటేజ్ వాక్ ను నిర్వహించారు. విద్యార్థులు చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపద ను ముందు తరాలకు అందజేయాలని సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.వి.నర్సమ్మ విద్యార్థులకు సూచించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ క్విజ్‌పోటీ లను నిర్వహించారు. కార్యక్రమంలో ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డా.ఎం.వి.రమణ అధ్యాపకులు ,డా.ఎం.పిచ్చయ్య, డా.వేణుమాధవ్, హిస్టరీ విభాగ అధ్యాపకులు నాగలక్ష్మి, డా.కె.శ్రీనివాస్,డా అజిత్,డా.వీరన్న , బంగారి డా రవివర్ధన్, డా.లక్ష్మణరావు నరసింహారావు యూత్ క్లబ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో అర్ధరాత్రి ఇల్లు దగ్ధం

### కాలిపోయిన రూ. 5లక్షల విలువ చేసే టేకు సామాను



**పెనుబల్లి సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** వర్షాలకు కరెంటు వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి అర్ధరాత్రి ఓ ఇల్లు కాలిపోయిన సంఘటన గురువారం పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాలకు పెనుబల్లి మండలం రామచంద్ర బంజరు గ్రామానికి చెందిన స్థానిక వెంకటేశ్వరరావు ఇంటిలో అర్ధరాత్రి కరెంటు వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. నూతనంగా నిర్మించే ఇంటి కోసం సుమారు రూ.5 లక్షల విలువచేసే టేకు దర్వాజాలు ఆ ఇంట్లో ఉండడంతో అగ్ని ప్రమాదంలో కాలిపోయాయని బాధితుడు తెలియజేశారు.



## కొల్లు నర్సింహారెడ్డి మృతికి రెడ్డి సంక్షేమ సంఘం సంతాపం

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి సెప్టెంబర్ (25)** మండల కేంద్రానికి చెందిన కొల్లు నర్సింహారెడ్డి (45), తండ్రి వీరారెడ్డి (లేట్), గురువారం రాత్రి 9:30 గంటలకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి ఆత్మకూర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొబ్బల ఇంద్రారెడ్డి, సంఘం పెద్దలు, పీఏసీఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు యాస ఇంద్రారెడ్డి, సీపీఐ మండల నాయకుడు బొబ్బల లాల్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, మాజీ ఆత్మకూర్ ఎంపీటీసీ యాస కవిత, సోలిపురం అరుణ, యాస అంజమ్మ, యాస పద్మారెడ్డి, పాశం అనంతరెడ్డి, పిన్నింటి మోహన్‌రెడ్డి, మెట్టు శేఖర్‌రెడ్డి, జిల్లాల మల్లారెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏనుగు జాన్‌రెడ్డి, జక్క కొండల్‌రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాగం నర్సింహారెడ్డి, నాగం మల్లారెడ్డి, బి. అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జ్ఞానేష్ కుమార్ నేరం - దేశద్రోహం

### సి.పి.ఐ. (యం.ఎల్) మాస్ లైన్

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** భారతపౌరుల ప్రాథమిక, ప్రజాస్వామిక హక్కు అయిన ఓటింగ్ హక్కును దోరీచేసి ఎన్నికల కమిషన్ బి.జె.పి. ఎన్నికల కమిషన్గా మార్చిన జ్ఞానేష్ కుమార్ చేసిన నేరం దేశద్రోహకరమైనది. ఇంతటి తీవ్రమైన నేరం వెనుక నరేంద్రమోదీ, అమిత్ష తదితరులు ఉన్నారు. సర్ పేరుతో దేశంలో 13 కోట్ల మంది ఓటర్లను (దాదాపు 12%) తొలగించడం భారీకుట్ర, ఫలితాలను తారుమారు చేసి బిజెపిని అడ్డదారిల్లో, దొడ్డి దారిల్లో అధికారంలోకి తీసుకువచ్చిన పకడ్బంధీ కుట్ర 2024 ఎన్నికల్లో ప్రతిపక్షం కేవలం 2% ఓట్లతోనే ఓడిపోయింది. బీహార్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోను ఇలాంటి కుట్రలవలనే బిజెపి అధికారంలోకి తీసుకువచ్చారు. జ్ఞానేష్ కుమార్ బిజెపితో కుమ్మక్కై చేసిన ఈ పద్ధతి నేరం, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థని పాతరపెట్టి, విధ్వంసం చేసే నేరం. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామాచేయాలి. సుప్రీంకోర్టు ఆయన్ను తొలగించాలి. ఆయనపై దేశద్రోహం నేరం క్రింద కేసు నమోదు చేయాలి. సర్ను రద్దుచేయాలి. 2024, 25, 26 లో జరిగిన ఎన్నికలను రద్దుచేయాలి. పాత ఓటర్ల లిస్టుల్ద్వారా తిరిగి ఎన్నికలు జరపాలి. ఎన్నికల కమిషన్, ఎన్నిక పాతపద్ధతిలో అధికారపక్షనేత, ప్రతిపక్షనేత అలానే సుప్రీంకోర్టు జడ్జిచేత ఎన్నిక కాబడాలి. జ్ఞానేష్కుమార్ దేశద్రోహంపై ఆయన్ను తొలగించాలని డిమాండ్ తో దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన, భాగస్వాములు కావాలని ప్రజలను, ప్రజాస్వామికవాదులను సి.పి.ఐ. (యం.ఎల్) మాస్లైన్ కోరుతుంది.

**అక్టోబర్ 5, 6 తేదీలలో ధర్నాలు, ప్రదర్శనలు:**

రాష్ట్ర ప్రభుత్వం, వాగ్దానమైన అన్నిరకాల పెన్షన్లు పెంచాలని, కొత్తవారికి తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలి, మహిళలకు, వ్యవసాయకార్మికులకు ఇచ్చే పెన్షన్లు మంజూరు చేయాలని, విద్యుత్ కోతలు ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దుచేయాలని, యు.పి.ఐ. (ఫోన్పే, గూగుల్ పే) పై పన్ను విధించే ప్రయత్నాన్ని విరమింపజేసుకోవాలని డిమాండ్ చేస్తూ, అక్టోబర్ 5, 6 తేదీలలో డివిజన్, జిల్లా కేంద్రాలలో సి.పి.ఐ. (యం.ఎల్)మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్ ) ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీలు పిలుపునిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచకుండా మాటలతో కాలయాపన చేస్తుంది. అధికార పక్షం, ప్రతిపక్షం, ప్రజా సమస్యలను వదిలి తిట్లదండ కాలంతో పరస్పర కుంభకోణాల ఆరోపణ కాలం గడుపుతుంది. దీనిని వదిలి వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి:**

ఆరంభంలో వర్షాలు లేక, నేడు తుఫానో అనేక రకాల పంటలను రైతులు నష్టపోయాలి. ప్రభుత్వం దీనిపై శాస్త్రీయంగా అంచనావేసి నష్టపరిహారం చెల్లించాలి. తక్షణ సాయంగా రైతాంగానికి ఎకరానికి 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్లో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుతో పాటు జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, జి. రామయ్య, ఆవుల అశోక్, బందెల వెంకయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు, మలీదు నాగేశ్వరరావు, ఝాన్సీ,శిరోమణి, శోభ, కోయల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




### డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ**

**పోచంపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం పిల్లాయిపల్లిలో జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌తో దుర్వాసన, దోమలు, కాలుష్యం సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి, గూడూరు అంజిరెడ్డి, మంచాల మధు, పత్తి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

### మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి

**30 మంది రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ**



**తిరుమలగిరి (సాగర్), సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికి రైతులు సంబంధిత ఆధారాలతో కార్యాలయాలను సంప్రదించాలని మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి సూచించారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తిమ్మాయపాలెం, చింతలపాలెం, నెల్లికల్ గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు నష్టపరిహారం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమణారెడ్డి మాట్లాడుతూ.. భూ సమస్యలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో రైతులు కార్యాలయానికి వస్తే, వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సంబంధిత సమస్యలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**కనగల్లు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** జన సంఘ నేత, అంత్యోదయ భావంతో అట్టడుగు పేదలకు సంక్షేమ ఫలాలు అందాలనే దూరదృష్టి ఆలోచన కలిగిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని (అంత్యోదయ దివాస్) శుక్రవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో కనగల్ కేంద్రంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన నిరుపేదల అభివృద్ధి కోసం శ్రమించిన గొప్ప మేధావని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభావరి వి రెల్లి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు పి బిక్షం, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులుపులకరం బిక్షం, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంతంగి సైదులు, నీలకంఠం వెంకన్న, మహిళా మోర్చా నాయకురాలు పాలకూరి సరిత, తిరందాసు కనకయ్య, జాల నవీన్, పెరిక నరసింహ, బొమ్మ కంటి లింగస్వామి, రాజు, గణేష్, స్వామి, శంకర్ తదితరులు ఉన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలంలో సర్వేను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

## సర్వే నంబర్ 549/1లో సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25(జనం సాక్షి):** ఇల్లందు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన సర్వే నంబర్ 549/1లోని స్థలంలో చేపడుతున్న సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలానికి సంబంధించి కొంతమంది రైతులు తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో, కోర్టు ఆదేశాల మేరకు చేపడుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.సర్వే నంబర్ 549/1లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ రికార్డులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వివరాలు, పాత నక్షాలు, పాస్‌బుక్‌లు, భూభారతి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన వివరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో భూమి విస్తీర్ణం, సరిహద్దులు, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, సర్వే వివరాలు, నక్షాలు, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చాలని అధికారులను ఆదేశించారు. సర్వే సందర్భంగా అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్‌లు, భూ సంబంధిత పత్రాలను కలెక్టర్‌కు చూపించారు. తాము గతంలో సదరు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ వచ్చామని, తమ భూముల సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని కోరారు. పాఠశాల నిర్మాణానికి భూమి అవసరమైతే నిబంధనల ప్రకారం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులు సమర్పించిన పత్రాలు, సంబంధిత అధికారుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించిన కలెక్టర్, సర్వే నంబర్ 549/1లో అన్ని శాఖల సమక్షంలో సర్వేను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి, రికార్డుల ఆధారంగా వాస్తవ సరిహద్దులను నిర్ధారిస్తూ సమగ్ర నివేదికను సమర్పించాలని రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు ఇల్లందు తాసిల్దార్ ఖాసిం, ఏడి సర్వే శ్రీనివాస్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో సంబంధిత శాఖల అధికారులు సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోండి



**కల్లూరు సెప్టెంబర్ 25(జనం సాక్షి)** మండలంలోని రైతులు ఈ నెల 30వ తేదీలోపు రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి మాదబత్తుల. రూప శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడీ పథకాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు తదితర ప్రయోజనాలు పొందలేరని తెలిపారు. రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడీ పొందాలని, ఏఈఓల వద్ద, మీసేవ, సీఎస్సీ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 22వ తేదీతో గడువు ముగిసినప్పటికీ రైతుల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదగా లక్ష రూపాయల చెక్ అందుకున్న శివ నందిని




**కల్లూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి)** కల్లూరు బాలికల ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసి సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రథమ స్థానం సాధించిన "ఆర్. శివనందిని" శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్, కాలేజీలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతులు మీదుగా లక్ష రూపాయల ఉపకార వేతనం అందుకున్నది. దీంతో బాలికల ఉన్నత పాఠశాల నుంచి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి లక్ష రూపాయల ఉపకార వేతనం పొందిన శివనందినికి హెచ్ఎం పొదిలి పద్మ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.




## విబిజిరామ్ జి పథకం పనులు గుర్తింపు పై అవగాహన

**నూతనకల్ సెప్టెంబర్ 25(జనంసాక్షి)** మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విబిజి రామ్ జి స్కీం కింద 2027- 28 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ బడ్జెట్ తయారు చేయాలని ఎంపీడీవో సునీత తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు.రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను పనులు గుర్తించి బడ్జెట్ ప్రణాళిక తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు, సర్పంచ్ లు, పంచాయతి సెక్రటరీలు, విబిజి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్రం వెంకటేశ్వర్లును పరామర్శించిన తాటి

### అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ నాయకుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా



**దమ్మపేట సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, ప్రముఖ రైతు బిర్రం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో వైద్యం పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఆయనను శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా బిర్రం వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిని తాటి వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, ఉప్పల మురళి, ఉప్పల ప్రసాద్, నల్లపు రామారావు, శెట్టిపల్లి రఘురాం, డాక్టర్ ముస్తఫా, బయ్య సత్తిబాబు, లోకం సాంబశివరావు, సత్తయ్య, మైలవరపు మల్లీ, దుర్గారావు, నాగేశ్వరరావు తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు పెద్ద చెరువు లో లెవెల్ వంతెన అలుగు ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణారెడ్డి

**కల్లూరు సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కల్లూరు పెద్ద చెరువు లో లెవెల్ వంతెన అలుగు ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణారెడ్డి శుక్రవారం పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా చెరువులోకి వస్తున్న నీటి ప్రవాహం, అలుగు ఉద్ధృతిని ఆయన పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి పలు కీలక సలహాలు, సూచనలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో యాస శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది , ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జన ఊరేగింపులో తల్వార్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించిన నలుగురు రిమాండ్

## ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు: కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 25( జనం సాక్షి)** గణేష్ నిమజ్జన ఊరేగింపులో మారణాయుధమైన తల్వార్‌ను ప్రదర్శిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించి, భయభ్రాంతులకు గురిచేసిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.23.09.2026న రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో గరీబ్‌పేట గ్రామంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు జరుగుతుండగా, గరీబ్‌పేటకు చెందిన చిత్తరి లింగాప్రసాద్ చేతిలో తల్వార్ పట్టుకుని జన సమూహంలో తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినట్లు పోలీసులకు సమాచారం అందింది. అతనితో పాటు పల్లె సతీష్, గోగుల నవీన్, నందతండాకు చెందిన భూక్య గణేష్లు కూడా ఊరేగింపులో పాల్గొంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను గమనించిన నలుగురు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, పోలీసులు సంఘటనపై విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నలుగురిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పండుగల సందర్భంగా మారణాయుధాలను ప్రదర్శించడం, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం, భయభ్రాంతులకు గురిచేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# భక్తిభావంతో మహా అన్నదానం



- ❍ శ్రీకృష్ణ పాండవ యూత్ ఆధ్వర్యంలో..
- ❍ శాంతియుతంగా గణేశ్ నిమజ్జనం నిర్వహించాలి..
- ❍ ఎస్ ఐ మేడ ప్రసాద్..

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 25 (జనంసాక్షి)**

శ్రీకృష్ణ పాండవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బూర్గంపహాడ్ ఎస్‌హెచ్‌ఓ మేడ ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా కమిటీ సభ్యులు ఎస్సై మేడ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మేడ ప్రసాద్, యువ నాయకుడు భజన ప్రసాద్ కుమార్‌లను కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారి చేతుల మీదుగా అన్న మహా ప్రసాద పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎస్సై మేడ ప్రసాద్ మాట్లాడుతూ గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా స్నేహభావం తో పండుగను జరుపుకోవాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన రహదారులపై అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలను ఎత్తే సమయంలో విద్యుత్ శాఖ అధికారుల సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్వంచ మండలానికి చెందిన జీపీఓ బర్ల ముత్యం, వార్డు సభ్యులు రాజశేఖర్, వంశీతో పాటు శ్రీకృష్ణ పాండవ యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

**టేకులపల్లి, సెప్టెంబర్ 25(జనంసాక్షి):**

సెప్టెంబర్ 28 తారీకున ఖమ్మంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో అఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్ ) ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గుగులోతు రామచంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి భూక్యా హర్జ మహాసభల విజయవంతాన్ని కోరుతూ మండలంలో సుమారు 30 గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని, శుక్రవారం బోడు గ్రామంలో భారీ ఎత్తున ట్రాక్టర్ లతో ర్యాలీ నిర్వహించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల సహాయ కార్యదర్శి భూక్య నర్సింగ్, నాయకులు మేకల పొట్టయ్య, సమ్మయ్య, కల్తీస్వామి కుంజ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల కన్వీనర్‌గా సంతోష్ కుమార్ రజక్



**పెద్దవూర సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, అమర వీరు రాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన సంతోష్ కుమార్ రజక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ... నాడు చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా లోకానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. తనపై నమ్మకంతో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు మరియు కమిటీ చైర్మన్ దాసరి రాజు అజయ్ కుమార్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

### పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇరువర్గాలపై కేసులు - అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్25 (జనంసాక్షి):**

గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు సిబ్బంది నిమగ్నమై ఉన్న సమయంలో, శుక్రవారం కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కుటుంబ వివాదానికి సంబంధించి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరస్పరం దూషించుకోవడంతో పాటు దాడులకు పాల్పడటమే కాకుండా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని నెట్టివేసి వారి విధులకు ఆటంకం కలిగించిన ఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. కొరదల కుమార్ అతని భార్య వినోదకు సంబంధించిన కుటుంబ వివాదం నేపథ్యంలో ఇరువర్గాల వారు కొత్తగూడెం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ క్రమంలో మాటామాట పెరిగి పరస్పరం దూషించుకోవడంతో పాటు ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో దున్నపోతుల రాజు అనే వ్యక్తిపై ఇటుక/రాయితో దాడి చేయడంతో ముక్కుపై రక్తగాయం అయినట్లు ఫిర్యాదు అందింది. అలాగే వెంకటమల్లు అనే మహిళను కొంతమంది వ్యక్తులు జుట్టు పట్టుకుని, చేతులతో కొట్టినట్లు మరో ఫిర్యాదు అందింది. ఇరువర్గాల మధ్య పరస్పరం బెదిరింపులు, దూషణలు జరిగినట్లు ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఘర్షణను అదుపు చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను సైతం ఇరువర్గాల వారు నెట్టివేసి, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వారి విధులకు ఆటంకం కలిగించడం జరిగింది. ఈ ఘటనపై అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదులో యూత్ కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి

**సూర్యాపేట (జనంసాక్షి):**

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని, అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్యతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియామకాలు కొనసాగిస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యువజన కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖిల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టిపిసిసి సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్యారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల, మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి వరద పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి

### క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్25 (జనం సాక్షి):**

జిల్లాలో వర్షాలు, గోదావరి వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షపాతం, గోదావరి నీటిమట్టం, రహదారులు, వంతెనలు, పాఠశాలలు, పంటలు, ఇళ్ల నష్టంపై మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు.




భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాణహిత నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం నీటిమట్టం 25 నుంచి 30 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, బారికేడింగ్, సిబ్బంది విధులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాలోని పాత వంతెనలు, కల్వర్టులు, రహదారులను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ములకలపల్లి వద్ద దెబ్బతిన్న వంతెనపై రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. దెబ్బతిన్న బ్రిడ్జి పనికి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. తాగునీరు, మధ్యాహ్న భోజనం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలతో పంటలకు ఎలాంటి నష్టం లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటలు, ఇళ్ల నష్టం తదితర పరిస్థితులను పరిశీలించి నష్టం ఉంటే వెంటనే నివేదించాలని కలెక్టర్ సూచించారు.

అధికారులు హెడ్‌క్వార్టర్లలో అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి

**○బాధిత కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం ○గణపతి మండపాల సందర్శన, ప్రత్యేక పూజలు**



**మోటకొండూరు, సెప్టెంబరు 25 (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి విస్తృతంగా పర్యటించారు. పలువురి మరణవార్తలు తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే చందేపల్లిలో గణపతిని దర్శించుకున్నారు.

**కాటేపల్లిలో పరామర్శ...**

మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన ఏనుగు మధుసూధన్ రెడ్డి కుమార్తె పల్లవి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న సంజీవరెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పల్లవి మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు తన వంతుగా రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు.

**చాడలో రెండు కుటుంబాలకు నివాళులు...**

చాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దేవల్ల యాకుబ్ మృతి చెందగా, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. యాకుబ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, అదే గ్రామానికి చెందిన చాడ సుగునందన్ రెడ్డి తల్లి చాడ కృష్ణదేవి ఈ రోజు మరణించడంతో ఆమె భౌతికకాయానికి కూడా ఆయన పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

**చందేపల్లిలో గణేశ్ దర్శనం...**

అనంతరం మండలంలోని చందేపల్లి గ్రామంలో ఏకాదంతాయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సంజీవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏనుగు సుదర్శన రెడ్డి, పచ్చిమట్ల మధు గౌడ్, మాధవి బాబూ గౌడ్, ఏనుగు రాజీ రెడ్డి, పబ్బతి జయంత్ రెడ్డి, బెజ్జంకి మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ భూమయ్య, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేగట్ట గ్రామానికి విచ్చసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం



**కనగల్లు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం జిల్లా పర్యటనలో భాగంగా దంజీలాల్ తండా గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పిల్య తండాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి ని దర్శించుకుని గుడి తండా లో కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు ఇంటికి చేరుకున్నారు. అక్కడి నుంచి దేవరకొండ లోని గిరిజన బాలుర వసతి గృహంతో పాటు పాఠశాలను సందర్శించి వసతులు, పాఠశాలలో బోధన తీరుపై విద్యార్థులతో చర్చించారు. అనంతరం కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ స్వగ్రామం రేగట్టే గ్రామానికి చేరుకోగానే తహసిల్దార్ పద్మ ఎస్సై రాజీవ్ రెడ్డి ఎంపీడీవో వేద రక్షిత ఆర్ఐ సునీత, ఎంపీ ఓ సతీష్ లు కమిటీ బృందానికి స్వాగతం పలికి మొక్కను అందజేశారు. అనంతరం కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ ఏర్పాటుచేసిన విందు భోజనా ఆదిత్యాన్ని స్వీకరించారు. తిరుగు ప్రయాణంలో శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని చేరుకున్నారు.

## గండవానిగూడెం ఆర్అండ్‌బీ రోడ్డు ఆక్రమణ పట్టించుకోని అధికారులు

**○రహదారి ఇరువైపులా మట్టి పోసి చిన్నదిగా మార్చేసిన వైనం**

**○రోడ్డుపైనే చేరుతున్న నీరు నరకం చూస్తున్న వాహనదారులు**

**○పలుమార్లు విన్నవించినా కదలని ఆర్అండ్‌బీ యంత్రాంగం**



**మాడుగులపల్లి, సెప్టెంబర్ 25( జనంసాక్షి):** మండల పరిధిలోని గండవానిగూడెం గ్రామంలో ఆర్అండ్‌బీ అధికారుల ఉదాసీనత వాహనదారుల ప్రాణాల మీదకు తెస్తోంది గ్రామంలోని ప్రధాన రహదారిని కొందరు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించడమే కాకుండా, ఇరువైపులా మట్టి పోసి రోడ్డును అత్యంత ఇరుకుగా మార్చేశారు ఈ అక్రమ నిర్వాకం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలగడమే గాక, నీరు పోయే మార్గం లేక వర్షపు నీరు రహదారిపైనే నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రమాదాలు తప్పవని, నిత్యం భయం గుప్పిట్లో ప్రయాణించాల్సి వస్తోందని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఆక్రమణలతో పాటు నీటి నిల్వ సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా చెవిటోడి ముందు శంఖం ఊదినట్లే వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు అధికారుల అలసత్వం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుపై ఆక్రమణలను తొలగించి, రహదారిని పునరుద్ధరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## వ్యక్తి గత విమర్శలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

**లక్ష్మారెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్**



**జనంసాక్షి,మిర్యాలగూడ:** వ్యక్తి గత విమర్శలు మానుకొని ఎమ్మెల్యే నియోజక వర్గ ప్రజల సమస్య లపై దృష్టి పెట్టాలని దామరచర్ల బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం మిర్యాలగూడ రెడ్డికాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దామరచర్ల మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు విద్యుత్ సరఫరా, సాగునీటి విడుదల తదితర ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం చేస్తోందని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద నిర్వహించిన ధర్నాకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయకుండా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి భాస్కర్‌రావు హయాంలో పలు అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, దామరచర్ల ఉమ్మడి మండలంలో రూ.556 కోట్లతో నాలుగు ఎత్తిపోతల పథకాలకు మంజూరు లభించిందని పేర్కొన్నారు. వాటిని పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎం.డి. యూసుఫ్, దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు దుర్గంపూడి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైరం సంపత్, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతిరాం నాయక్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, ధీరావత్ పాచు నాయక్, మాజీ సర్పంచ్ లావూరి శ్రీను నాయక్, ఉద్యమ నాయకులు కొండారపు నాగేశ్వర్‌రావు, కొండారపు శ్రీనివాస్, రాష్ట్ర బీఆర్ఎస్‌వీ కార్యదర్శి ఎం.డి. షోయబ్, యువజన నాయకుడు రమావత్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువ మోర్చా మండల అధ్యక్షునిగా మాలోతు సురేష్ నాయక్



**తుర్కపల్లి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** బిజెపి యువ మోర్చా తుర్కపల్లి మండల అధ్యక్షునిగా మాలోతు సురేష్ నాయకులు నియమిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు .ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీపై నమ్మకంతో అంకిత భావంతో పనిచేస్తున్న యువ నాయకులకు బిజెపి ఎల్లప్పుడు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. తుర్కపల్లి మండలంలో యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేస్తూ యువమోర్చాను మరింత బలోపేతం చేయాలని ,మాలోతు సురేష్ నాయకులు ఆకాంక్షించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు .మాలోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన మండల పార్టీ అధ్యక్షునికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. యువతను బిజెపి వైపు ఆకర్షించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు చాంద్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, కానుగంటి భాను యాదవ్, పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తా

**211 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు : కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి**



**కోదాడ,( జనం సాక్షి):** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తెలిపారు. కోదాడ పట్టణంలోని 35 వార్డులకు చెందిన 211 మంది అర్హులైన లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అర్హత ఆధారంగా మొత్తం 500 మందిని ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. తొలి విడతలో 211 మందికి పత్రాలు అందజేశామని, మిగిలిన వారికి దశలవారీగా పంపిణీ చేస్తామన్నారు. త్వరలో మండలాల వారీగా పంపిణీ ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ప్రయోజనకరమన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు మంజూరు పత్రాలను సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణలో నిరంతర అప్రమత్తతతో పనిచేయాలి

- ◆అటవీ ప్రాంతాల్లో క్రమబద్ధమైన గస్తీతో వన్యప్రాణుల ఆవాసాలపై నిఘా
- ◆అక్రమ వేట, ఉచ్చులు, విద్యుత్ తీగలు, కలప రవాణాపై కఠిన నిఘా
- ◆జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** కిన్నెరసాని వన్యప్రాణుల నిర్వహణ డివిజన్‌లో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చర్యలను పటిష్టం చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ ఆదేశించారు. డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వన్యప్రాణుల ఆవాసాల రక్షణ, అటవీ నేరాల నియంత్రణ, అగ్ని ప్రమాదాల నివారణపై సమీక్షించారు.ఫీల్డ్ సిబ్బంది నిరంతర గస్తీ నిర్వహించాలిప్రతి బీట్‌లో అటవీ ప్రాంతాలు, వన్యప్రాణుల సంచార ప్రాంతాలు, నీటి వనరులు, సున్నిత ప్రాంతాల్లో క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని డీఎఫ్ఓ సూచించారు. అక్రమ వేట ఉచ్చులు, విద్యుత్ తీగలు, కలప నరికివేత, అక్రమ రవాణా ఆనవాళ్లను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.వన్యప్రాణుల ఆవాసాల రక్షణకు ప్రాధాన్యంకిన్నెరసాని అటవీ ప్రాంతం వన్యప్రాణులకు ముఖ్యమైన ఆవాసమని, వాటి సహజ జీవనానికి అనుకూలమైన పరిస్థితులను కాపాడాలని తెలిపారు. వన్యప్రాణుల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో గస్తీ పెంచాలని ఆదేశించారు.వన్యప్రాణుల రక్షణ అంటే వాటి ఆవాసాలు, నీటి వనరులు, ఆహార వనరులు, జీవవైవిధ్యాన్ని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటమేనని డీఎఫ్ఓ పేర్కొన్నారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటల పర్యవేక్షణజిల్లా అటవీశాఖ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24 గంటల పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. సీసీ కెమెరాలు, క్షేత్రస్థాయి సిబ్బంది సమాచారం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమన్వయం చేసుకుంటూ అటవీ నేరాలపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అక్రమ వేట, కలప రవాణా, అటవీ ఆక్రమణలు, అనుమానాస్పద కార్యకలాపాల సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలని సూచించారు.అటవీ సంరక్షణ సమిష్టి బాధ్యతప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన బీట్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిరంతర గస్తీతో అటవీ నేరాలను ముందుగానే గుర్తించి అరికట్టాలని డీఎఫ్ఓ ఆదేశించారు. అడవి సురక్షితంగా ఉంటేనే వన్యప్రాణులు, పర్యావరణ సమతుల్యతకు రక్షణ ఉంటుందని తెలిపారు.సమావేశంలో కిన్నెరసాని వన్యప్రాణుల నిర్వహణ డివిజన్ ఎఫ్‌డీఓ బాబు, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, రేంజ్ అధికారులు కనకమ్మ, కవిత మాధురి, జ్యోష్ణ దేవి, కిరణ్ కుమార్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి బరిలో పల్లెర్ల విద్యార్థులు

ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి : ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో చెరువన్నారం జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన 14, 17 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో పల్లెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తండా రాజేష్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో, ప్రణతి 14 సంవత్సరాల బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డాక్టర్ జెట్ట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, నిరంతర సాధన ఫలితంగానే రాష్ట్రస్థాయి ఎంపిక సాధ్యమైందన్నారు. రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఏపీసీ చైర్మన్ సుమిత్ర, గ్రామ సర్పంచ్ తండ మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# సెన్సెస్ 2027 శాస్త్రీయంగా నిబద్ధతతో జరగాలి

**ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ పెట్టి ఓబిసి కాలంలో చేర్చాలి**

**కులగనన 2027 లో జరగబోయే మోసానికి శాస్త్రీయ విశ్లేషణ**

**అప్రమత్తంగా ఉండాలని బీసీ సంఘాలకు సూచన డా. పరికపండ్ల అశోక్ .బీసీ దళపతి**





భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్25 (జనంసాక్షి) కులానికి ఒక యూనిక్ కోడ్ ఇవ్వాలని, అప్పటిదాకా కులగలను వాయిదా వేయాలని, కాదని నిర్వహిస్తే 12800 కోట్ల ప్రజాధనం వృధా అవుతుందని,లేనిచో దేశవ్యాప్త ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడానికి ప్రణాళిక రచిస్తామని బీసీ కులపతి డాక్టర్ పరికిపండ్ల అశోక్ హెచ్చరించారు. కులగనన-2027 శాస్త్రీయంగా నిబద్ధతతో జరగనిచో బీసీలకు మరో దశాబ్ద కాలం తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని, ప్రపంచంలో ఏ గ్రూపుకు జరగని అన్యాయం 80 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో జరుగుతుందని బీసీ ఉద్యమ నాయకుడు అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డివిజన్ కేంద్రంలోని హోటల్ శ్రీ కృష్ణ ఇన్ లో జరిగిన బీసీ చైతన్య కార్యక్రమం ఓపెన్ కాస్ట్ కాలం క్లోజ్డ్ జస్టిస్- ది ఇంజస్టీ స్ ఇన్ సెన్సెస్ 2027× (రాఖజిఔ అయాఇ ఆబాఒజిఔ- అబాూఇఆ ఏజూఎఆఇ : ఎఊఇ ఎఔఏజూఎఆఇ ఎఔ నాఇఔబూజా)అనే అంశంపై సెన్సెస్ 2027 లో బీసీలకు జరగబోయే అన్యాయం గురించి శాస్త్రీయంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కుల గణనలో ఓబీసీకి ప్రత్యేక స్థానం ఇవ్వాలి .కులగణనలో ప్రశ్న నెం.10ను సవరించాలన్నారు.ప్రతి కులానికి ప్రత్యేక కోడ్.. శాస్త్రీయ డ్రాప్‌డౌన్ విధానం అమలు చేయాలి, జాతీయ జనగణనలో కుల గణనను శాస్త్రీయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,2027 జనగణనలో కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,. అయితే రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా 2026 ఆగస్టు 14న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లోని ప్రశ్న నెం.10 (రాజ్యప్రవటబీశ్రీవట అజీబబివ/రాజ్యప్రవటబీశ్రీవట ఎతీతివఎ/అజీబబివ)లో ారఆ (అబిష్టవతీ ఃజీఇనిలిజీతీట అశ్రీజిబబబ) కేటగిరీని స్పష్టంగా పేర్కొనకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ కై తీసుకోబడిన శాస్త్రీయ నిబద్ధత ప్రక్రియను మాత్రమే ఓబీసీలు న్యాయబద్ధంగా అడుగుతున్నారని, గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని, న్యాయబద్ధమైన చట్టబద్ధమైన హక్కులనే అడుగుతున్నామని, ఈ విషయాలపై ప్రతి బీసీ నాయకుడు, సంఘాలు అవగాహన పెంచుకొని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వలపుదాసు భద్రయ్య, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకుడు జావేద్ తదితరులు పాల్గొన్నారు.ఆదివాసీ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు గోడ్ల మోహన్ రావు, (లంబాడి) గిరిజన నాయకులు సాంబయాదవ సంఘం నాయకులు కోడాద శ్రీనివాస్, సాయిబాబు, వడ్డెర సంఘం నాయకులు బండారు నాగేశ్వరరావు, పెరిక సంఘం నాయకులు బొలిశెట్టి రంగారావు, శ్రీనివాసరావు, నల్లపు రవీంద్ర, కాపు సంఘ నాయకులు పుచ్చకాయల సాంబశివరావు, కుమ్మరి సంఘం నుంచి ఫాల్గుణ, పద్మశాలి నాయకులు బిర్రు నరసింహారావు, ఇమంది ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో అండర్-20 బాలికల కబడ్డీ పోటీలు

**జిల్లా స్థాయి క్రీడాకారులకు వేదికగా అశ్వారావుపేట.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహణ**



**దమ్మపేట సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు అశ్వారావుపేట వేదికగా జూనియర్ అండర్?20 బాలికల కబడ్డీ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు పోటీలు కొనసాగనున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అండర్?20 బాలికల కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకునే అవకాశం కల్పిస్తున్నారు. పోటీల నిర్వహణకు సంబంధించి క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు.

**క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం.**

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, సరైన ప్రోత్సాహం అందిస్తే యువ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంచడంలో కబడ్డీ పోటీలు దోహదపడతాయని తెలిపారు.

**జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వ్యవహరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అసోసియేషన్ నిర్వహణలో కసాని వీరేష్ ముదిరాజ్ (తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు), మహేందర్ రెడ్డి (తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి), కే. స్వాతి ముత్యం (జనరల్ సెక్రటరీ), కురకుల నరేష్ (ట్రెజరర్) తదితరులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**యువతలో కబడ్డీపై ఆసక్తి పెంపొందించేందుకు..**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీకి విశేష ఆదరణ ఉందని క్రీడా సంఘం ప్రతినిధులు తెలిపారు. జిల్లా స్థాయి పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి భవిష్యత్‌లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. అండర్?20 విభాగంలో జరుగుతున్న ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. కాగా, అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు జరగనున్న పోటీల పూర్తి షెడ్యూల్, పాల్గొనే జట్లు, మ్యాచ్‌ల వివరాలను నిర్వాహకులు త్వరలో వెల్లడించనున్నారు. పోటీలను విజయవంతం చేసేందుకు కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు, స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు తుమ్మ రాంబాబు, కోలా లక్ష్మీనారాయణ, సర్పంచ్ కొరశ రాజేష్, సత్తిబాబు, వెలుపుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.